వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 174 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-



# తెలంగాణ కుమ్మర యువకులకు నాయకులకు మేధావులకు నా యొక్క విజ్ఞప్తి


ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్

**16** నుండి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నిర్వహణలో భాగంగా సంఘాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా కుమ్మర హక్కుల సాధన కోసం ప్రచార మాధ్యమాల ద్వారా మన డిమాండ్ల కోసం మన సమస్యలు అసెంబ్లీ వరకు చేరే విధంగా ప్రతి ఒక్కరు ప్రశ్నించే గొంతుకగా ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను

మన డిమాండ్స్

-కుమ్మర వృత్తిదారులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి
-**50**, సంవత్సరాలు దాటిన కుమ్మర వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలి
- గతంలో ఉన్నటువంటి **1076** మట్టి కుంటలు మాన్యాల పైన పునర్ఆలోచించి వెంటనే జీవోను అమలు చేయాలి
- కుమ్మర ఫెడరేషన్ బదులు కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేసి **1000** కోట్ల బడ్జెట్ కేటాయించాలి
- తెలంగాణ జిల్లాలలో కుమర్లకు పక్కాభవనాలు నిర్మించాలని కోరుతున్నాము
-కుమ్మర్లను B.C B నుండి MBC లోకి మార్చాలి
- తెలంగాణ గ్రామ దేవాలయాలలో పూజారులుగా కేటాయించి జీతభత్యాలు చెల్లించాలని కోరుతున్నాం
- కుమ్మర ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించా





## నూతన 108 అంబులెన్సు సర్వీస్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్




జగిత్యాల ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ
ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో వెల్గటూర్ మండలానికి మంజూరు అయిన 108 అంబులెన్సును మంగళవారం రోజున వెల్గటూర్ సివిల్ ఆసుపత్రి వద్ద ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా వైద్య అధికారులు మరియు స్థానిక మండల నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్గటూర్ మండలానికి ప్రభుత్వం నుండి మంజూరు అయిన 108 అంబులెన్సును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని,మాజీ ముఖ్యమంత్రి కీ.శే వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఈ 108 అంబులెన్సును ఇప్పటికీ కొనసాగించడం జరుగుతుందని,వైద్య అధికారులు ఇట్టి అంబులెన్సు సేవలను వినియోగించుకోవాలని,అదే విధంగా ధర్మపురిలో మాత శిశు ఆసుపత్రిని మరియు జిల్లా సివిల్ ఆసుపత్రిలో ఐసీయూ యూనిట్ నీ త్వరలోనే ప్రారంభిస్తామని,నియోజక వర్గంలో వైద్య పరమైన ఎటువంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను కలిసిన జగిత్యాల టీఎన్జీవోలు



జగిత్యాల టౌన్ ,ప్రజా స్వేచ్ఛ
కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డిని నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నూతన కార్యవర్గం మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లో అందరం సమన్వయంతో పని చేసి జిల్లాను మంచి పేరు తీసుకురావాలని సూచించారు. వారిని కలిసిన వారిలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, సహాధ్యక్షులు మహమూద్, నాయకులు సాహెద్ బాబు, రవిందర్,రవికుమార్, రాజేశం, సుగుణాకర్,మధుకర్, భువనేశ్వర్, హరిప్రసాద్, శరత్, మమత, శైలజ, శ్రావణి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై అదనపు కలెక్టర్ చర్చ



జగిత్యాల ప్రతినిధి, ప్రజా స్వేచ్ఛ
గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి తేదీ: 7.12.2024 రోజున ప్రచురితమైన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా పై చర్చించి వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఎం రఘువరన్ మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ కుమ్మర యువకులకు నాయకులకు మేధావులకు నా యొక్క విజ్ఞప్తి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ రంగారెడ్డి జిల్లా
16 నుండి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నిర్వహణలో భాగంగా సంఘాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా కుమ్మర హక్కుల సాధన కోసం ప్రచార మాధ్యమాల ద్వారా మన డిమాండ్ల కోసం మన సమస్యలు అసెంబ్లీ వరకు చేరే విధంగా ప్రతి ఒక్కరు ప్రశ్నించే గొంతుకగా ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను

**మన డిమాండ్స్**

-కుమ్మర వృత్తిదారులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి

-50, సంవత్సరాలు దాటిన కుమ్మర వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలి

- గతంలో ఉన్నటువంటి 1076 మట్టి కుంటలు మాన్యాల పైన పునర్ఆలోచించి వెంటనే జీవోను అమలు చేయాలి

- కుమ్మర ఫెడరేషన్ బదులు కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి

- తెలంగాణ జిల్లాలలో కుమర్లకు పక్కాభవనాలు నిర్మించాలని కోరుతున్నాము

-కుమ్మర్లను B.C B నుండి MBC లోకి మార్చాలి

- తెలంగాణ గ్రామ దేవాలయాలలో పూజారులుగా కేటాయించి జీతభత్యాలు చెల్లించాలని కోరుతున్నాం

- కుమ్మర ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించా

# జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**- ఎమ్మెల్యే మదన్ మోహన్**

ప్రజా స్వేచ్ఛకామారెడ్డి జిల్లా డిసెంబర్ 10
ఎమ్మెల్యే మదన్ మోహన్ కు వినతి పత్రం అందజేస్తున్న తాడ్వాయి మండల జర్నలిస్టులు,ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారాధులుగా వుండి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే జర్నలిస్ట సమస్యల పరిష్కారనికి కృషి చేస్తాని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలంనికి చెందిన జర్నలిస్టులు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో అయన ను కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టు లకు,ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టు పిల్లలకు ఫీజులలో రాయితీ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్రిష్ణ చైతన్య గౌడ్, జర్నలిస్టు మురళి, నరేష్, అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.



నేరేడుచర్ల డిసెంబర్ 11ప్రజా స్వేచ్ఛ
నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో 1984 సంవత్సరంలో అనగా గత నలబై ఏండ్ల క్రితం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బలహీన వర్గాల వారికి పక్కాగృహాలు నిర్మించి అవి ప్రస్తుతం శిధిలావస్థకు చేరి అట్టి ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలు పనికి వెళితేనే జీవనం గడవని స్థితిలో ఉన్న వారికి ప్రస్తుతం గౌరవ తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ప్రాధాన్యత కల్పించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇంజమూరి వెంకటయ్య స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ప్రస్తుత గృహ నిర్మాణ పథకంలో ఎలాంటి ఇండ్లు లేకుండా , కేవలం వారి పేరున స్థలం ఉన్న వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని ప్రభుత్వ ఆలోచన ఉన్నందున పేరుకే ఇల్లుఉందని పేదలు నివశిస్తూ ఎండకు వానకూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న పెంచికల్ దిన్నె గ్రామ ఎస్సీ కాలనీలోని ప్రజలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన అన్నారు. ' ఇందిరమ్మ గృహ నిర్మాణ జాబితాలో అర్హులుగా గుర్తించి ఆమోదం చేయాలని వారి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరులతో టీడీపీ నేరేడుచర్ల మండలాధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య కోరారు. ఈ సమావేశంలో నాయకులు యడవెల్లి వెంకటకృష్ణ , యడవల్లి చంద్రయ్య పాల్గొన్నారు.

